క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

విద్యార్థులు గురుకులాలను వినియోగించుకోవాలి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు, జనవరి 29 : పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన గురుకులాలను విద్యార్థులు వినియోగించుకొని జీవితంలో ఉన్నస్థానాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఉద్దేశించిన ప్రచార కరపత్రాలను బుధవారం వారు వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నుంచి 9తరగతుల్లో ప్రవేశం కోసం ఫిబ్రవరి1లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అనుముల బాలుర గురుకుల ప్రిన్సిపాల్ రవి, నిడమనూరు బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

హాలియా : తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం అనుములలోని శ్రీకృష్ణ వ్యాయామ కళాశాలలో నిర్వహించిన నియోజకర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బ్యాటింగ్ చేసి పంచాయతీ కార్యదర్శులను ఉత్తేజ పర్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే ఖాసీం, రాష్ట్ర కోశాధికారి నిరంజన్, పీఈటీలు సత్యనారాయణ రాజు, కొండల్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రక్తదానం

నల్లగొండ సిటీ, జనవరి 29 : ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ అమరేందర్‌రెడ్డి, ఆర్ఎం జానిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు నిత్యం పని ఒత్తిడిలో ఉన్నా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్టీసీ అధికారులు మాధవి, శివశంకర్, డిపో మేనేజర్ శ్రీనాథ్, ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ ఎన్నమల్ల అంజయ్య, విప్లవ కుమార్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న రెడ్‌క్రాస్ చైర్మన్ అమరేందర్‌రెడ్డి,ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డి

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ/మిర్యాలగూడ రూరల్, జనవరి 29: ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్, ఉపాధిహామీ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఉపాధిహామీ సమాజిక తనిఖీలో పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ సిబ్బందికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ నవీన్‌కుమార్, ఏపీబీ బాలకృష్ణ, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీఓ శేషగిరి శర్మ, పీఆర్ డీఈ ఆదినారాయణ, ఎస్ఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీలో పాల్గొన్న ఎమ్మెల్యే

రైతుల కోసం యూరియాను అందుబాటులో ఉంచాలి

● ఏఓ సైదానాయక్

మిర్యాలగూడ రూరల్, జనవరి29 : రైతుల అవసరాలకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున కోఆపరేట్ సొసైటీని, వ్యవసాయ పరపతి సంఘం గోదామును ఆయన సందర్శించారు. యూరియా స్టాక్‌ను పరిశీలించారు. దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మోడల్‌స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్‌కిట్లు

శాలిగౌరారం, జనవరి 29 : మండలంలోని వల్లాల గ్రామంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. దాతలను పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ రేపాల మదన్‌మోహన్, క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, ఫాస్ట్ జోన్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, దునక వెంకన్న, ఇన్‌చార్జి ప్రిన్స్‌పాల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్లయింట్ అయిన శ్రీ నాళ్ళం అశోక్ కుమార్, తండ్రి. పురుషోత్తం, నివాసం. ఇ.నెం. 6-176, వల్లభి గ్రామం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా వారి సూచనల మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా,

హుజూర్‌నగర్ సబ్ రిజిష్ట్రార్ ఆఫీస్‌లో నా పేరుతో రిజిస్ట్రేషన్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 1377/2022 దాఖలా నా యాజమాన్యములో గల సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ మరియు హుజూర్‌నగర్ రెవిన్యూ సర్వే నెం. 235/1, 235/2, 235/3, 235/5/2, బ్లాక్ నెం. 1లోపలి భాగంలో చేరి, రామలక్ష్మీపురం రోడ్డు ఏరియాలో సాయిదుర్గా వెంచర్‌లో ప్లాట్ నెం. 14 దాఖలా చ।।గ।। 222.22లు కలదు.

ఇట్టి ఆస్తికి సంబంధించి, పుట్టా రమాదేవి, భర్త. రవి గారి పేరుతో హుజూర్‌నగర్ సబ్ రిజిష్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 4935/2021 దాఖలా ఒరిజినల్ (లింక్) డాక్యుమెంట్ తీసుకొని నా యొక్క క్లయింట్ తన పనుల నిమిత్తం తేది. 26-01-2025న సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో నల్లగొండకు వెళ్ళినారు. అక్కడ భాస్కర్ థియేటర్ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (లింక్) ఒరిజినల్ దస్తావేజు నెం. 4935/2021 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజును నా క్లయింట్ అయిన నాళ్ళం అశోక్ కుమార్ గారు ఏదేనీ బ్యాంకులకు గాని, ఆర్థిక సమస్థలకు గాని, వ్యక్తులకు గాని, ఏ విధమైన తాకట్టు గాని, కుదువపెట్టుట గాని చేసియుండలేదు.

ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షములో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రమాణాలతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దరమాల వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింట్‌ను ఏ విధంగా కూడా భాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

సం. షేక్ కరిముల్లా, అడ్వకేట్
బిఫైడ్ షఫీ టీఏఎస్ లేస్, ఆఫోజిట్ సాయి అపార్ట్‌మెంట్, భవానీ నగర్, కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా.
సెల్ : 9705178603

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి

సూర్యాపేట జిల్లా, సూర్యాపేట పట్టణ చర్చి కాంపౌండ్ కాపురస్తులు కొండూరు సౌమ్య. D/o. రమేష్. మా స్థిరాస్తి ఇంటి యొక్క దస్తావేజులు పోయినవి. లింక్ డాక్యుమెంట్ నెం. 1) 1135/2011, 2) 2970/2011, 3)6313/2011 ఒరిజినల్ డాక్యుమెంట్స్ నేను PSR సెంటర్ నుండి పాత బస్టాండుకు వెళ్తుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఎవరికైన దొరికినవో ఈ నెంబర్‌కు తెలియపర్చగలరు.
Cell: 8186877624

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా, జనవరి 29 : వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఓపీ రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ప్రసూతి సేవలు ఎందుకు నిర్వహించడం లేదని డాక్టర్‌ను ప్రశ్నించారు. ఆస్పత్రిలో సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడం, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల ప్రసూతి సేవలు అందించలేక పోతున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ కలెక్టర్‌కు వివరించారు. ల్యాబ్‌లో సరైన పరికారాలు లేకపోవడం వల్ల టెస్టులు నిర్వహించడం ఇబ్బందిగా మారిందని, ప్రతి చిన్న పరీక్షకు నల్లగొండకు పంపాల్సి వస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ల్యాబ్ పరికరాలను త్వరలోనే పంపిస్తామని కలెక్టర్ ఆయనకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ అయితే, సమయ పాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మిర్యాలగూడ డివిజన్ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాసీల్దార్ కార్యాలయం తనిఖీ

మాడ్గులపల్లి : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం నుంచి ఎక్కువ మంది రైతులు జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి వినతిపత్రాలు ఇస్తున్నారని, వారి సమస్యలను తెలుసుకొని మండల స్థాయిలోనే పరిష్కరించాలని ఆదేశించారు. తాసీల్దార్ అద్దె భవనంలో కొనసాగుతుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తాసీల్దార్ సురేశ్ కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా త్వరలోనే కార్యాలయ నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని హామీ ఇచ్చారు.

అందుబాటులో 38,683 మెట్రిక్ టన్నుల ఎరువులు

● జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్

నల్లగొండ, జనవరి 29 : జిల్లాలో రైతులకు అందుబాటులో 38,683 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్‌కుమార్ తెలిపారు. బుధవారం జేడీఏ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా 17,475 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 13,500 మెట్రిక్ టన్నులు, 7,708 మెట్రిక్ టన్నుల ఇతర ఎరువులు ఉన్నట్లు పేర్కొన్నారు, జిల్లాలో యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు 3,92,250 ఎకరాలలో వరి, 24,110 ఎకరాలలో వేరు శనగ, 2,057 ఎకరాలలో ఇతర పంటలు సాగైనట్లు చెప్పారు. ఆయా పంటలకు అవసరమైన ఎరువుల విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎప్పటికప్పుడు సమీక్షించి నెలవారీగా కేటాయించి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

ఫిబ్రవరి ఒకటిన త్రో బాల్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

చిట్యాల, జనవరి 29 : త్రో బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు ఎంపికను ఫిబ్రవరి1న చిట్యాలలోని గ్రీన్ గ్రో పాఠశాలలో నిర్వహించనున్నట్లు త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూర్ణచంద్ర రావు, మోత్కూరు యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే వారు 1డిసెంబర్ 2009 తర్వాత పుట్టిన వారై ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల బాల బాలికలు పుట్టినతేదీ ధ్రువపత్రంతో ఉదయం 9గంటలలోపు రావాలని, వివరాలకు పీఈటీ రాము, సెల్ 9010208823ను సంప్రదించాలని సూచించారు.

చెరువులో మునిగి మత్స్యకార్మికుడు మృతి

నిడమనూరు, జనవరి 29 : చేపల వేట కోసం చెరువులోకి వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు వలలో చిక్కుకుని మృతి చెందిన ఘటన మండలంలోని వెంగన్నగూడెంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంగన్నగూడెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు గుండు రాంబాబు (35) చేపలు పట్టేందుకు మంగళవారం ఉదయం తెప్పను తీసుకుని గ్రామంలోని నల్లచెరువుకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. బుధవారం గ్రామస్తుల సాయంతో చెరువులో గాలింపు చేపట్టగా కాళ్లకు వల చుట్టుకొని చెరువులో మునిగి మృతి చెంది ఉండగా అతడి మృత దేహాన్ని బయటికి తీశారు. చేపలు పడుతున్న క్రమంలో రాంబాబు కాళ్లకు వల చుట్టుకు పోయి తెప్ప తిరగబడటంతో నీటిలో పడి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి భార్య గుండు సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జె.గోపాల్‌రావు తెలిపారు.

రేపు సెయింట్ ఆల్ఫోన్స్‌లో వజ్రోత్సవ వేడుక

రామగిరి, జనవరి 29 : నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్ స్థాపించి 60 ఏండ్లు పూర్తి కావడంతో ఈ నెల 31న పాఠశాల ఆవరణలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ హృదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలకు దేశ, విదేశాలల్లో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు రానున్నట్లు పేర్కొన్నారు. సెయింట్ ఆల్ఫోన్స్ పూణే ప్రావిన్స్ చైర్మన్ బ్రదర్ జైకో గెర్వాసిన్ అధ్యక్షన జరిగే ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భువనగిరి, నల్లగొండ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కుందూరి రఘువీర్‌రెడ్డి, హైకోర్టు మాజీ జడ్జి ఎ.రాజశేఖర్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఈవో భిక్షపతితోపాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జి కెథరిన్ మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలను జూన్ 25, 2024లో ప్రారంభించి వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి భాస్కర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల నిధి ఏర్పాటు చేసి పాఠశాలలో పేద విద్యార్థులకు చేయూత నందిస్తామన్నారు. సమావేశంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గులాం జిలాని, స్పర్జన్, బాలశౌరిరెడ్డి, ఉపాధ్యాయులు, ఉత్సవ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి,

లూర్థురెడ్డి, జయంత్‌కుమార్, సుందరి, నరేంద్రబాబు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థులు

ప్రజలు కోరుకుంటే నందికొండ మున్సిపాలిటీని ఎత్తేస్తాం

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ● మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం

నందికొండ, జనవరి 29: నిధుల కొరతతో నందికొండ మున్సిపాలిటీ నిర్వహణ కష్టంగా ఉందని, ప్రజలు కోరుకుంటే మున్సిపాలిటీని ఎత్తేస్తామని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన నందికొండ మున్సిపాలిటీ పాలవర్గ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

మున్సిపల్ కౌన్సిలర్ రమేశ్‌జీ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కనీసం గ్రామ పంచాయతీ కూడా కాని నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీగా మారిందని, ఐదేండ్లలో సుమారు రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అనంతరం మాజీ చైర్‌పర్సన్లు కర్న అనూషారెడ్డి, అన్నపూర, వైస్ చైర్మన్లు మంద రఘువీర్, నాగరాణి, మాజీ కౌన్సిలర్లు రమేశ్‌జీ, ఇర్ల రామకృష్ణ, మంగ్తానాయక్, నిమ్మల ఇందిరాగౌడ్, మోహన్‌రావు, నాగశిరీశ్‌ను శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జడ్పీ మాజీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

హాలియా : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ పాలకవర్గ పదవీకాలం ముగియడంతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవీకాలం పూర్తయినా ప్రజలమధ్యే ఉండి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, మాజీ చైర్‌పర్సన్లు యడవల్లి అనుపమానరేందర్‌రెడ్డి, వెంపటి పార్వతమ్మా శంకరయ్య, మాజీ వైస్ చైర్‌పర్సన్ పిల్లి చంద్రకళా ఆంజనేయులు, నల్లగొండ సుధాకర్, మాజీ కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి,

గౌని సుధారాణి, వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, చింతల దీప్తి, వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

నందికొండ : మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

ప్రారంభమైన ఇంటర్ అదనపు పరీక్షలు

రామగిరి, జనవరి 29: ఇంటర్మీడియట్ విద్యార్థులకు అదనపు పరీక్షలు(యాడ్‌కోర్సు) బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా తొలి రోజు ఎథికల్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు(బ్యాక్‌లాగ్) జరుగగా 15 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 30న ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్, 31, ఫిబ్రవరి 1న ఇంగ్లిశ్ ప్రాక్టికల్ పరీక్ష జరుగనుంది. ఈ పరీక్షలకు విద్యార్థులు హాజరు కాకపోతే ఫైనల్ ఫలితాల్లో ఫెయిల్‌గా వస్తుందని అధికారులు తెలిపారు.

ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సైన్స్, ఒకేషన్ కోర్సులు చదివే విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు విడుతల వారీగా జరుగనున్నాయి. తర్వాత మార్చి 5నుంచి 25 వరకు థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

బంగారికుంటతండాలో పశువైద్య శిబిరం

అడవిదేవులపల్లి, జనవరి 29: పశు గణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని బంగారికుంటతండా గ్రా మంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ మేఘ్యానాయక్ మాట్లాడుతూ శిబిరంలో వివిధ వ్యాధుల బారిన పడిన 48 బర్రెలకు చికిత్స అందించామని, 32 దూడలకు నట్టల నివారణ మందు తాపించామని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ మొలల శివారెడ్డి, కె.దేవ్‌సింగ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు

● ఎంపీడీఓకు ఉపాధిహామీ సిబ్బంది మొర

నకిరేకల్/కట్టంగూర్/శాలిగౌరారం/దామరచర్ల, జనవరి 29 : మూడు నెలలుగా వేతనాలు అందక పోవడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉంది.. వేతనాలు అందించి తమను ఆదుకోవాలని కోరుతూ ఉపాధిహామీ సిబ్బంది బుధవారం నకిరేకల్, కట్టంగూర్, దామరచర్ల ఎంపీడీఓలు చంద్రశేఖర్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, శ్రీనివాస మూర్తికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీఓ, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాలు ఇవ్వక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా వేతనాలు ఇప్పించాలని కోరారు. వినతిపతరం అందించిన వారిలో ఏపీఓ ఆర్.రమణయ్య, ఈసీ స్వాతి, సీఓ నాగలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు రాధాకృష్ణ, రమేశ్, సూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, కట్టంగూర్‌లో ఏపీఓ కడెం రామ్మోహన్‌రావు, టీఏలు శ్రీధర్‌రావు, నాగభూషణం, రాణి, విజయలక్ష్మి, రాఘవేంద్ర, వెంకన్న, సిబ్బంది ఉన్నారు. శాలిగౌరారంలో మండల పరిషత్ సూపరెండెంట్ సుందరయ్యకు ఏపీఓ జంగమ్మ, ఈసీ వెంకటాచారి, ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందించారు.

నకిరేకల్ : ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపీఓ రమణయ్య, ఉపాధి హామీ సిబ్బంది

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని
నేడు మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం

● మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 29: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు, మహిళలు పాల్గొనాలని కోరారు.

మునుగోడులో..

మునుగోడు : గాంధీజీకి వినతిపత్రం అందించే కార్యక్రమం గురవారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నార్కట్‌పల్లి, జనవరి 29 : ప్రజలు, రైతులకు సంబంధించిన సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. పారదర్శక